ప్రకారం వృద్ధి అయ్యే పిల్లల్లకు స్వాగతం మరియు కలయిక యొక్క మేళా జరుగుతుంది. మాకు ఏదోక వరదానం లభించాలి అని అందరికీ సంకల్పం ఉంటుంది. బాప్‌దాదా చెప్పారు - ఎప్పుడైతే వరదాతకు పిల్లలుగా అయ్యారో వరదానాలు మీ యొక్క జన్మసిద్ధ అధికారం. ఇప్పుడేమిటి, జన్మతోనే వరదాత వరదానాలు ఇచ్చారు. విధాత భాగ్యం యొక్క అవినాశి రేఖ జాతకంలో నిర్ణయించారు. లౌకికంలో కూడా జాతకం ముందుగానే తయారుచేస్తారు. భాగ్యవిధాత బాబా, వరదాత బాబా, బ్రహ్మాతల్లి జన్మతోనే బ్రహ్మాకుమార్ మరియు బ్రహ్మాకుమారీ అనే నామసంస్కారానికి ముందే సర్వ వరదానాలు ఇచ్చారు మరియు అవినాశి భాగ్యరేఖ గీసారు, జాతకం తయారుచేసారు. కనుక సదా వరదానులు. స్మృతిస్వరూప పిల్లలకు సదా సర్వ వరదానాలు లభిస్తాయి. మీరు ప్రాప్తిస్వరూప పిల్లలు. ఏ ప్రాప్తి అయినా పొందడానికి మీకు అప్రాప్తి ఏది! ఈ రోజు బాప్‌దాదాలకు ఈ ఆత్మికసంభాషణ నడిచింది. ఈ హాల్ ఎందుకు తయారుచేసారు! మూడు వేల మంది, నాలుగువేల మంది బ్రాహ్మణులు రావాలనే తయారుచేసారు కదా! మేళా పెరగాలి అని. వృద్ధిని పొందుతూ ఉండండి. మురళి చెప్పటం మాట్లాడటం కాదా! దృష్టి పడాలి అంటున్నారు, ఈ అన్ని విషయాలు పూర్తవుతాయి.ఇప్పుడైతే ఆబూ వరకు లైన్ రావాలి కదా! ఇంత వృద్ధి అయితే చేయాలి కదా! లేక మేము కొద్దిమంది ఉంటేనే బావుంది అనుకుంటున్నారా! సేవాధారులు సదా స్వయాన్ని త్యాగం చేసి ఇతరుల సేవలో సంతోషిస్తారు. మాతలు సేవ యొక్క అనుభవీలు కదా! మీ నిద్రను కూడా త్యాగం చేసి పిల్లలను ఒడిలో వేసుకుని ఊపుతూ ఉంటారు. మీ ద్వారా ఏదైతే వృద్ధి జరుగుతుందో అది వారికి కూడా భాగం వస్తుంది కదా! మంచిది.

ఈసారి బాప్‌దాదా భారతవాసీ పిల్లలందరి నిందని తొలగించారు. ఎంత వరకు అద్దెకు తీసుకున్న శరీరం నిమిత్తం అవుతుందో అంత వరకు నిందలను పూర్తి చేస్తూనే ఉంటాను. మంచిది.

ఆత్మిక స్నేహాన్ని మరియు ఆత్మిక కలయికను అనుభవం చేసుకునే వారికి, జన్మతోనే సర్వ వరదానాలతో సంపన్నంగా అయ్యే అవినాశి శ్రేష్ఠభాగ్యవాన్ ఆత్మలకు, ఈవిధంగా సదా మహాత్యాగి, త్యాగం ద్వారా భాగ్యం పొందే పదమాపద భాగ్యవాన్ పిల్లలకు, నలువైపుల ఉన్నటువంటి స్నేహానికి ఛాత్రకులైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## మాతలతో అవ్యక్త బాప్‌దాదా చెప్పిన రెండు అమూల్య మాటలు ...... 7-4-83

అలజడులకు అతీతంగా తీసుకువెళ్ళేటటువంటి, నిశ్చయబుద్ధి ఆత్మలతో శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు విశేషంగా నిమిత్తమైన డబల్‌సేవాధారి, స్నేహి మాతలకు బాప్‌దాదా రెండు మాటలు చెప్తున్నారు. సదా బాబా శిక్షణ యొక్క కానుక వెంట ఉంచుకోండి. ఒకటి - సదా లౌకికంలో అలౌకికస్మృతి, సదా సేవాధారిస్మృతి. సదా నిమిత్తస్థితి. సర్వుల పట్ల ఆత్మిక భావం, శుభ కళ్యాణం యొక్క భావన, శ్రేష్ఠంగా చేసే శుభ భావన. ఎలా అయితే ఇతరాత్మలను సేవాదృష్టితో

Created by Universal Document Converter

చూస్తున్నారో, మాట్లాడుతున్నారో అలాగే నిమిత్తంగా ఉన్న లౌకికపరివారంలో కూడా ఆవిధంగా నడవండి. హద్దులోకి రాకండి. నా పిల్లవానికి, నా భర్తకు కళ్యాణం జరగాలి అని కాదు, సర్వులకు కళ్యాణం జరగాలనే భావన ఉండాలి. నాది అనే భావన ఉంటే ఆత్మికదృష్టి, కళ్యాణం యొక్క దృష్టి ఇవ్వలేరు. నా పిల్లలు మారిపోవాలి, నా భర్త నాకు సహయోగం ఇవ్వాలి, ఇంటిలో వారు సహయోగిగా అవ్వాలి ఇలా అందరు బాప్‌దాదా ముందు ఇదే కోరిక పెడుతున్నారు. కానీ కేవలం వారినే మీ వారిగా భావించి ఆ ఆశ ఎందుకు పెట్టుకుంటున్నారు ! ఈ హద్దు యొక్క గోడ కారణంగానే శుభభావన, కళ్యాణం యొక్క శుభ కోరిక, ఆ ఆత్మల వరకు చేరుకోవటంలేదు. సంకల్పం మంచిదే కానీ సాధన యదార్ధంగా లేకపోతే ఫలితం ఎలా వస్తుంది! అందువలనే ఈ ఫిర్యాదులు వస్తున్నాయి. సదా బేహద్ ఆత్మికదృష్టి, సోదరుల సంబంధం యొక్క వృత్తితో ఏ ఆత్మ పట్ల అయినా శుబభావన పెట్టుకుంటే దానికి ఫలం తప్పకుండా లభిస్తుంది. అందువలన పురుషార్ధంతో అలసిపోకండి. చాలా శ్రమ చేసాను, వీరయితే ఎప్పటికీ మారరు – ఇలా బలహీనంగా కూడా అవ్వకండి. నిశ్చయబుద్ధి అయ్యి నావారు అనే సంబంధంతో నడవండి. కొంతమందికి ఈశ్వరీయ వారసత్వం తీసుకోవడానికి భక్తి యొక్క లెక్కలఖాతా పూర్తి అవ్వడానికి కొంచెం సమయం పడుతుంది. అందువలన ధైర్యంతో, సాక్షిస్థితిలో స్థితులవ్వండి. నిరాశ అవ్వకండి. ఆత్మలకు శాంతి మరియు శక్తి యొక్క సహయోగం ఇస్తూ ఉండండి. ఇలాంటి స్థితిలో ఉంటూ లౌకికంలో అలౌకిక భావన ఉంచుకునే, డబల్ సేవాధారి నిమిత్త పిల్లలకు చాలా గొప్పతనం ఉంటుంది. మీ గొప్పతనాన్ని తెలుసుకోండి. రెండు మాటలు ఏమి జ్ఞాపకం ఉంచుకుంటారు? ఒకటి – బేహద్ సంబంధం యొక్క స్మృతిస్వరూపంగా, నష్టోమోహగా ఉండాలి. రెండు – నేను బాబా వాడిని, బాబా నాకు సదా సహయోగి. బాబాతో సర్వ సంబంధాలు నిలుపుకోవాలి. ఇది జ్ఞాపకం ఉంటుంది కదా! ఈ రెండు మాటలు జ్ఞాపకం పెట్టుకోవాలి అంతే. శక్తిసేన మరియు పాండవసేన బాప్‌దాదా నాతో వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారు అనుకోండి. బాబా నాకు వ్యక్తిగతంగా చెప్పారా ఏమిటి అని ఆలోచిస్తున్నారు కదా! సభలో ఉన్నా బాప్‌దాదా కుటుంబంలో ఉండేవారితో విశేషంగా వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారు. పబ్లిక్‌లో (అందరిలో) కూడా ప్రైవేట్‌గా (వ్యక్తిగతంగా) మాట్లాడుతున్నారు. అర్ధమైందా! ఒక్కొక్క పిల్లవానికి ఒకరి కంటే ఒకరికి ఎక్కువ ప్రేమ ఇస్తున్నారు. అందువలనే వస్తున్నారు కదా! ప్రేమ లభించింది, కానుక లభించింది. దీని ద్వారానే రిఫ్రెష్ అవుతారు కదా! ప్రేమసాగరుడు ప్రతి స్నేహి ఆత్మకు స్నేహం యొక్క ఖజానా ఇస్తున్నారు. ఇది ఎప్పుడు సమాప్తి అవ్వదు. ఇంకేదైనా ఉండిపోయిందా! కలుసుకోవటం, మాట్లాడటం మరియు తీసుకోవటం ఇదే కోరుకుంటున్నారు కదా! మంచిది.

ఈవిధంగా సదా సర్వ హద్దు యొక్క సంబంధాలకు అతీతంగా, సదా ప్రభు ప్రేమకు పాత్రులకు, నష్టోమోహులకు, విశ్వకళ్యాణం యొక్క స్మృతిస్వరూపులకు, సదా నిశ్చయబుద్ధి విజయీ ఆత్మలకు, అలజడులకు అతీతంగా అచంచలంగా ఉండేవారికి, ఈవిధమైన శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter